కన్నెగంటి అనసూయ

# కొత్త మల్లెలు

అడల్ట్స్ ఓన్లీ కథ! A


ఉదయం ఆఫీసుకి వెళ్తూ గేటుదగ్గ ర మల్లె పూలు ఎప్పుడైతే చు సాడో అప్పట్ను ంచీ... సుధాకర్ మనసు వ నసులో లేదు.

అయిదవటం పాపం.. ఆదరాభాదరా ఫైళ్ళు డ్రాయర్లోకి తోసేసి దా ళ్లో మూడు మూ ర మల్లె పూలు పొట్లాం కట్టించు కుని ఏవేవో ఊహించుకుంట ా ఇంటికి చేరిన సుధాకర్ హాల్లో టీ తాగుతూ కబుర్లు చె ప్పుకుం టున్న భార్యని, చెల్లెల్ని చూడ గానే ఒక్కసారిగా నీరస ం ముంచు కొచ్చింది. ఏం చెయ్యా ో తోచలేదు

సుధాకర్‌కి.

నీరజ అంత త్వరగా ఆఫీస నుంచొస్తుందని ఊహి ంచలేద తను.

ఇరిగేషన్ డిపార్టుమెంటులో ఇ.ఇ. గారికి స్టెనోకమ్ టైపిస్టుగా పనిచేస్తున్న



సుధాకర్ చెల్లెలు నీరజ సాధారణంగా ఏడున్నర, ఎనిమిదిలోపు ఇంటికి రావటం తక్కువే.

నీరజ వచ్చేసరికి ఎలాగూ లేటవుతుంది కదా ఈలోపు కావాల్సినంత టైముంటుంది, సుజాత పక్కనచేరి ఎంజాయ్ చెయ్యటానికనుకున్నాడు.

పేపర్లోంచి తలెత్తి పలకరింపుగా నవ్విన చెల్లెల్ని...

''ఏరా మీ బాస్ ఔట్ ఆఫ్ స్టేషనా'' అన్నాడు ముఖంనిండా నవ్వు పులుముకుని, పూల పొట్లాం చెల్లెలి కంటపడకుండా జాగ్రత్తపడుతూ.

''అవునన్నయ్యా వారం రోజులు కేంపు'' అంది. మళ్ళీ పేపర్లో తల దూరుస్తూ.

''మీరూ కాస్త త్వరగానే వచ్చినట్టు న్నారే... ఇవ్వాళ'' అంది సుజాత మంచినీళ్ళు తేవటానికి వంటింట్లోకె ళుతూ.

''కాస్త తలనొప్పిగా ఉంటేనూ ఆఫీ సులో ఉండబుద్ధి కాలేదు.''

''జండూబామ్ తీసుకురానా అన్నయ్యా'' అంది నీరజ పేపరు పక్కన పడేసి లేచి నుంచుంటూ.

''వద్దులేరా... టీ తాగితే అదే పోతుంది నువు చదువుకో...'' అన్నాడు.

అతనికి చెల్లె లంటే పంచ ప్రాణాలు. తన ఒంటిమీద ఈగ వాలనియ్యని అన్నయ్యంటే ఆమెకీ అంతే.

''ఛ... తనంటే ప్రాణంపెట్టే తన చెల్లెలు ఆఫీసునుంచి త్వరగావస్తే సంతోషించాల్సింది పోయి తన ఆనందానికి అడ్డొచ్చిందని... బాధపడ్డాను ఛ.ఛ.''

ఆ కొంచెంసేపయినా తనలో అలాంటి భావం కల్గి

నందుకు తననితానే తిట్టుకున్నా ు. వద్దన్నా వినకుండా జం హుబామ్ తెచ్చి సన్నని వేళ్ళతో మృదువుగా నుద రుపై రాస్తున్న చెల్లెల్ని చూ గానే మరిం తగా పెరిగిపోయింది అపరాధన ావం అతనిలో. ఆ పరిస్థిత నుండి బయట పడటానికి అన్నట్టు.

''ఒరేయ్ నీరజా... నువ్వుకూ ా ఆఫీసునుండి త్వరగా వ )సావ్ కాబట్టి ఒకపని చేద్దాం రా. ఏంటంటే మీ దినా నువ్వూ త్వరగా వ కానిస్తే అలా నెక్లెస్ రోడ్డు దాకా వెళ్ళి కాసేప చల్లగాలికి తిరిగి వస్తూ వ ్తూ ఐస్‌క్రీం తినొద్దాం. సరేనా''

అన్నాడు మందు రాస్తున్న చెల్లె చేయి పట్టుకుని తలమీదు ా తిప్పి ముందుకి లాగి. ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చోబెడుతూ.

''వద్దు లే అన్నయ్యా. ఆ హోర బూ, ట్రాఫిక్కూ, పొల్యూ నూ, చిరాగ్గా ఉంటుంది. కాసేపు డాబాపైకిపో ు కబుర్లు చెప్పుకుంటే బా ుంటుంది.''

అన్న నీరజని ''నాక్కూడా అ ఇష్టం'' అంటూ సపోర్టుచే ంది పకోడి ప్లేటు స్టూలుమీద పెట్టి సుధాకర్ ముందుకి దాన్ని జరుపుతు సుజాత.

''సరే... మెజార్టీ మీదే. కాబట్టి ఓ.కె. నాకు ఐస్‌క్రీం డబ్బు ు మిగులు'' అన్నాడు. పకోడి నోట్లో పెట్టుకు టూ.

''అయితే నేను స్నానం చేసొస్తా ఈలోపు'' అంటూ లోనికె ్ళిన నీరజ వైపు చూస్తూ.

''ఏమైంది ఆ కుర్రాడి విషయ ఏమైనా ఎంక్వయిరీ చేసారా ?''

''అబ్బబ్బా... ఇప్పుడే కదా వ ంది. అప్పుడే మొదలెట్టక ోతే కాసేపాగ రాదూ...''

విసుక్కున్నాడు సుధాకర్.

''మీకలాగే వుంటుంది. నా అ ంత నాది. కోరి చేసుకుంట ానని ముందు కొచ్చిన కుర్రాడెలా ఉంటాడోన కంగారు.''

''కుర్రాడు బాగానే ఉన్నాడూ. కానీ...''

''ఊ...కానీ'' సందేహంగా అ గింది సుజాత.

''ఏముంది. కుర్రాడికి పెళ్ళికె ిన ఇద్దరు చెల్లెళ్ళున్నారు సుజాతా. ంఁడ్రి లేడు కాబట్టి ఈ కుర్రాడిదే బాధ తంతా.''

''అంటే వెనకా ముందూ ఇంకె రూ లేరా''

''తల్లి ఉందట. సొంతూర్లోనే ంటూ వ్యవసాయం చూసుకుంటుందట. ఆడపి ల్లలు చదువుకుంటూ అన్నయ్యకి వండిపెట్ట డానికి ఇక్కడ వుంటున్నారట.''

అయిష్టంగా ఏదో తప్పదన్నట్టు ం చెబు తున్న సుధాకర్‌ని చూడగానే సు ాతకి అర్ధ మైపోయింది. సుధాకర్‌కి ఈ సం ంధమూ ఇష్టం లేదని. అయినా ఒక పట్టాన వదలద ల్చుకోని సుజాత.

''ఆడపిల్లలేం చదువుతున్నారం ''

''పెద్ద పిల్ల జె.ఎన్.టి.యులో మ్మే గోల్డ్ మెడలిస్ట్‌ట. చిన్నపిల్ల బి.ఎస్సీ కం ్యూటర్స్ రెండో ఏడు చదువుతుందట.''

''సొంత ఊర్లో వుండి వ్యవసా ం అంటే... పొలాలవీ ఉన్నాయేమో. ''

''ఏమో ఉండే ఉంటాయ్. నే ంగ లేదు.'' విసుగ్గా ఇంక ఆపుతావా అన్నట్టుగా మాట్లాడుతున్న సుధాకర్‌

''ఆడపిల్లని ఇచ్చేముందు మరవన్నీ అడగొద్దూ...''

''నేనేమీ అనుకోవటం లేదు. ఆ కుర్రాడికి నా చెల్లెల్నివ్వాలని... ఇద్దరు ఆడపిల్లల పెళ్ళిళ్ళు చెయ్యాలి నీరజ తెల్సా... ఈ పెళ్ళయితే దాని వయసెం త ఇంత పెద్ద బాధ్యతని... చూస్తూ చూస్తూ దాని తలకి చుట్టడానికి.

అయినా మనమేమిస్తున్నామని కట్నం వాళ్ళాస్తిపాస్తుల్ని గురించి ఆరాతీయ డానికి.''

కాస్త గట్టిగానే అన్న భర్తని అంత కంటె గట్టిగా

''మన పిల్ల సుఖపడుతుందని కాదు నేనడిగింది. ఆడపిల్లల కివ్వటానికే మైనా ఉందా లేకపోతే వీళ్ళిద్దరి జీతాలపైనే వాళ్ళ పెళ్ళిళ్ళు చెయ్యాలా అని నా డౌటు. అర్ధం చేసుకోరేం''

అంతలో నీరజ అక్కడికి వచ్చేసరికి ఆ సంభాషణకి ఫుల్‌స్టాప్ పడింది.

సుజాత స్నానానికెళ్ళిందన్నమాటే గానీ ఆలోచిస్తూనేవుంది.

పైకెళ్ళి కాసేపు కబుర్లు చెప్పుకున్నాకా మంచినీళ్ళ బాటిల్ తెస్తానని నీరజ కిందకెళ్ళటం చూసి సుజాత మళ్ళీ కదిపింది సుధాకర్‌ని. ''ఇంతకీ ఈ సంబంధం విషయంలో మీకు నచ్చనిదేమిటా..'' అని.

చిర్రెత్తుకొచ్చింది సుధాకర్‌కి.

''ఇదిగో ఈ చేతుల్తో పెంచాను దాన్ని. దాని శరీరంలో ఉన్న ప్రతి కణమూ, ప్రతిరక్తపుబొట్టూ, నేను అపురూపంగా తినిపించిన ముద్దల్తో ఏర్ప డ్డవే. అలా పెంచుకొచ్చాను దాన్ని. చూస్తూ చూస్తూ ఇన్ని బాధ్యతలున్న కుర్రాడికి నా చెల్లెల్నెలా ఇవ్వమంటావ్. అదే. నీ చెల్లెల్నయితే చేస్తావా... పైగా ఆడపిల్లల పెళ్ళిళ్ళయ్యాకా తల్లొచ్చి కొడుకు దగ్గరే ఉండిపోతుందట. ఆమేం రాచి రంపాన పెడుతుందో నా చెల్లెల్ని. ఇంకోసారి దీని సంగతెత్తకు'' సుధాకర్ మాటలకి ఖంగుతింది సుజాత. అలా మాట్లాడతాడని అస్సలు

## ఆడ ిల్లలే ఎం ుకు పుడతారు?

విపరీతమైన ఆందోళన, మద్యం సేవించే దంపతులకి ఎక్కువగా ఆడపిల్లలు పుడతారని ఒక పరిశోధనలో తేలింది. దీనికి కారణం ఈస్ట్రోజన్. ఎందుకంటే ఆందోళన కారణంగా ఈస్ట్రోజన్ ఉత్పత్తి ఎక్కువవుతుందట. అదేవి ధంగా ఆడపిల్లల జననానికి కార ణమైన ఎక్స్ క్రోమోజోమ్‌ల ఉత్పత్తి కూడా ఎక్కువవుతుందట. దీంతో మగపిల్లాడి కోసం ఎన్ని కాన్పులు ఎదురుచూసినా ఆడపి ల్లలే పుడతారని ఆ పరిశోధనలో



తేలింది. మగపిల్లాడి కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసే దంపతులు మానసిక ఒత్తిడి, మద్యానికి దూరంగా ఉంటే తాము కోరుకున్న బిడ్డని సొంతం చేసుకోవచ్చునని ఆ పరిశోధన సారాంశం. అలాగే మహిళలు తమకంటే చాలా ఎక్కువ వయసున్న వారిని వివాహమాడితే వారికి తొలి కాన్పులో అబ్బాయిలే పుడతారని తేలింది. అమ్మాయి పుట్టినా, అబ్బాయి పుట్టినా అది తమ అదృష్టమో, దురదృష్టమో అనుకోవడానికి వీలులేదు. భార్యాభర్తలు తమ దాంపత్య జీవనాన్ని ఎలాంటి ఒత్తిడులు లేకుండా ప్రశాంతంగా గడపగలిగితే తాము కోరు కున్న బిడ్డని పొందవచ్చు. ఆనందంగా జీవించవచ్చు.

ఊహించలేదు.

పెళ్ళయ్యాకా ఇంత హార్డ్‌గా ఏ ాట్లాడ్డం ఇదే మొదటిసారి. ఇంకా ఏమైనా అడిగితే కొట్టేట్టున్నాడని ఊరుః ంది అప్పటికి.

''నీ చెల్లెల్నయితే ఇస్తావా?'' న్న సుధాకర్ మాటలే చెవుల్లో గింగుర్లు తిరుగుతుంటే... ఆలోచిస్తూనే న్నం వడ్డించింది డాబా మీంచి కిందికి దిగాకా చేతులు కడుక్కుని అన ల ముందు కూర్చున్న అన్నా చెల్లెళ్ళకి.

కిందకెళ్ళి మంచి నీళ్ళు తెచ్చే ే ప్పే ఏమనుకున్నారో ఏమో... ముఖాలు మాడ్చుకుని కూర్చున్న అన్నా ఏ ెనల్ని పలకరించకుండా మౌనంగానే భోజనం కానిచ్చి తన గదిలోకి ళ్ళిపోయింది నీరజ.

టేబుల్ సర్దుతూందన్నమాటే ి... సుజాత ఆలోచిస్తూనేవుంది.

'ఏంటో ఈమనిషి చెల్లెలిమీద ్రమతో విపరీతంగా ఆలోచిస్తున్నాడు' అనుకుంది.

అసలు తన చెల్లెలికి ఎలాంటి ంబంధం కావాలో తనకే తెలీదనుకుంటా. లేకపోతే ఏమిటి? ఏదీ కుదరని ్వడు. ప్రతిదానికీ ఏదో వంక. అక్కడికీ తెల్సినవాళ్ళంతా ఏదో సంబంధ చెబుతూనే ఉన్నారు. కన్నొంకర, కాలొంకర అని వచ్చిన ప్రతిదాన్నీ వదిలేస్తే... ఇంకెప్పుడు ఆ పిల్లకి పెళ్ళయ్యేది. చూస్తూ చూస్తూ ఇరవై ఎనిమిదొచ్చేసాయ్ పాపం. ఏం చెప్పదు కానీ, తనకి మాత్రం మనసులో వుండదా! తన భర్త, న సంసారం తనకుండాలని. ఎంతమందిని చూడటంలేదు ఆపిల్ల మాత్రం.

నానా కష్టాలు పడి తెల్సిన వాళ్ళ ్వారా దూరపుచుట్టాల కుర్రాడనీ, బాంకులో ఆఫీసరుగా చేస్తూ మ చిగా సంపాదిస్తున్నాడనీ, అందంగా కూడా ఉంటాడనీ తెల్సి ఎలాగో ఒప్పించి తీరా పెళ్ళి చూపులేర్పాటు చేస్తే, పిల్లకంటే పొట్టిగా ఉన్నాడని వద్దు పొమ్మన్నాడు. అయినా మగాళ్ళు విడిగా చూస్తే అలా కన్పిస్తారు. డాళ్ళ పక్కన నుంచుంటే తేడా అంత కన్పించదని చెప్పినా విన్లేదు. పోం ంది.

చెల్లెలంటే పంచప్రాణాలు సుధా ర్‌కి. అందులో శంకించాల్సిందేమీ లేదు. తల్లిదండ్రిపోతే అన్నీ తానే అయి పురూపంగా పెంచి ఇంతదాన్ని చేసిన మాటా వాస్తవమే.

అయితే చెల్లెలి పట్ల అతనికి గల అతిప్రేమ ఆమెకి శాపంగా తయారవ్వకూడదు గదా! అనుకుంది సుజాత.

ఈ సంబంధానికేమయింది. బం గారం లాంటి సంబంధం. మంచి జీతం, అందం... కొద్దోగొప్పో ఆస్తి. పై ఇద్దరూ ఒకే ఆఫీసు. ఇంతకంటే కావాల్సిందేముంటుంది ఎవరికైనా.

అంతకంటే ముఖ్యంగా నీరజని ీసుకుంటానని తనంతటతానే ముందుకొచ్చాడు.

ఏ ఆడపిల్లయినా సుఖపడ్డానికి ది చాలదా?

ఇద్దరు చెల్లెళ్ళున్నారట. అందుక ి నచ్చలేదట. ఎవరూలేకుండా ఎలా ఉంటారు అనాథలయితే తప్ప.

ఏ ఆకాశం నుంచో ఊడి పడాలి ఈయనగారి కోసం. అయినా సు ాకర్‌కి చెల్లెలుందని మా వాళ్ళు మా సారా. నన్ను సుధాకర్‌కి ఇవ్వటం




పెళ్ళయ్యాకా భార్యాభర్తలిద్దరు ఒకర్నొకరు సంప్రదించుకుంటూ ఇంటి బాధ్యతలు నిర్ధారించటంలో ఎంత సంతోషం ఉంది?

పైగా ఆడపడుచుగా నీరజ పెళ్ళి విషయంలో తాను పడే తాపత్రయ చూస్తున్న నీరజ ఈ పెళ్ళి జరిగితే న ఆడబిడ్డల పెళ్ళిళ్ళ బాధ్యతల్ని సవ్యంగానే తీసుకోగలదు.

అయినా సుధాకర్ అతిగా ఆలోచిస్తున్నాడు గాని, పెళ్ళయ్యాకా... నీరజ బాధ్యతల్ని చూస్తూ చూస్తూ ఎలా వదిలేస్తాం. తాము పట్టించుకోమా ఏంటి ఒకే ఊళ్ళో ఉంటూ...

లాభం లేదు ఎలాగేనా సుధాకర్‌ని ఈ సంబంధానికి ఒప్పించాలి. ఇంతకంటే మంచి సంబంధం మరొకటి రాదనుకుంది సుజాత.

ఎలా? ఆలోచిస్తున్న సుజాత మనసులో ఐడియా తళుక్కుమంది.

'అవును. అదే కరక్ట్. ఆవైపునుంచే లాక్కు రావాలనుకుంది' సుజాత.

ఆలోచన వచ్చిందే తడవు ఆడపడుచు నిద్రపోయిందనుకున్నాకా... తల నిండా పూలతో తలుపు గడేస్తున్న భార్యని చిత్రంగా చూసాడు సుధాకర్.

అయిదడుగుల ఎత్తుకు తగ్గ లావుతో ముద్దబంతిలా ఉండే సుజాత పెళ్ళయ్యాకా ఆమాత్రం చనువుగా తలుపెయ్యటం అదే మొదటిసారి.

తనకేమాత్రం నచ్చని సంబంధాన్ని చెల్లెలికి చెయ్యమనటంతో కోపంగా ఉన్న సుధాకర్ పెళ్ళాన్ని చూడగానే అన్నీ మరిచిపోయాడు.

ఆ రాత్రి అన్నీ ఆశ్చర్యాలే అతనికి. సుజాతకి 'ఆ విషయంలో' ఇంత ఏక్టివ్‌నెస్ ఉందని ఇప్పుడే తెల్సిందతనికి. అంతేకాదు.

ఆకాశం, సముద్రం కలిసిన అవలితీరాన్ని శోధించినట్టుందతనికి.

పోటెత్తిన కెరటం రకీలున ఒడ్డున తాకినంత తీవ్రంగా...

చల్లని వెన్నెల చిన్ని చిన్ని దూది పింజలుగా విడిపోయి మెల్లమెల్లగా ఎడతెరిపి లేకుండా కురుస్తూ తనని కప్పేస్తున్న భావన.

మధురమైన భావనల్లో తడిసి ముద్దయిన సుధాకర్.

''అమ్మో ముద్ద బంతివనుకున్నాగాని... మొగలి పువ్వువి సుమా. రోజూ ఇలా వుండవచ్చు గదా..'' అన్నాడు సుజాత తలని ప్రేమగా నిమురుతూ.

''మనసు సంతోషంగా వుంటేనే కదా! శృంగారంలో ఆనందాన్ని, హాయిని పూర్తిగా ఆస్వాదించగలం'' గోముగా అంది.

''ఇప్పుడు నీసంతోషానికేం తక్కువైంది బాగానే వున్నావు గదా...''

''సంతోషానికేం తక్కువలేదు గాని, పక్కగదిలో పెళ్ళికున్న పిల్లని పెట్టుకుని, ఎలా రెచ్చిపోతాం చెప్పండి. రోజూ తనకి విన్పిస్తుందేమోనని... మీకుండదేమోగాని నాకు మాత్రం రేపా అమ్మాయి ముఖం చూడాలంటే చచ్చేంత సిగ్గుబాబూ'' అంది ముఖాన్ని చేతుల్లో దాచుకుంటూ.

''అదా... మంచి సంబంధం చూస్తున్నాను గదా. కుదిరితే వాళ్ళాయన దగ్గరికి తనెళ్ళిపోతుందిలే''

''ఆ... మీరు కుదరనిస్తారా... మీ ఆరోప్రాణాన్ని మీరెవరికిస్తార్లెండి. పాపం. మీప్రేమతో ఆమెని శిక్షిస్తున్నారేమో అన్పిస్తుంది నాకు అప్పుడప్పుడు.''

''ఏంటోయ్ ఏదేదో మాట్లాడుతున్నావ్. మంచి సంబంధం చెయ్యాలనుకోవటం కూడా తప్పేనా..''

''అసలు మీ దృష్టిలో మంచి సంబంధానికి డెఫినిషనేంటో చెప్పండి నాకు. వెనకాముందూ ఎవ్వరూ లేకపోవటమా మంచి అంటే...''

''అది కాదు సుజాతా...'' అంటూ ఏదో చెప్పబోతున్న సుధాకర్‌ని మధ్యలోనే అడ్డుకుంది.

''ఒక్క నిమిషం. నేను చెప్పేది వినండి. మీకే అర్థమవుతుంది. నీరజ పట్ల మీకు నిజంగా ప్రేమంటూవుంటే, తనని కోరుకుని వచ్చిన కుర్రాడ్ని మీరిలా కాదనలేరు. ఆమె

పట్ల మీకున్న అతిప్రేమతో ఆమెకెంత అన్యాయం చేస్తున్నారో తెల్సా. మీరూహించలేరు. ఆమెకి పాతికేళ్ళు దాటి మూడేళ్ళయింది. అంటే ఇరవై ఎనిమిది. ఆలస్యం అయ్యే కొద్దీ అవకాశాలు తగ్గుతాయనే విషయం మీకు మాత్రం తెలియనిదా..

బహుశా మీకు అర్థమైందనుకుంటాను. మన హిందూ సంప్రదాయం ప్రకారం పిల్లాడికంటే పిల్ల కాస్త చిన్నదై వుండాలి.

పాతికేళ్ళప్పుడు పెళ్ళి చెయ్యాలనుకుంటే కుర్రాడికి పాతిక, ముప్పై మధ్యలో ఉంటే చాలని కదా అనుకొనేది. అప్పుడెంత ఛాయిస్ వుంటుందో చూడండి. ఎందుకంటే ఆ వయస్సులో ఉన్న కుర్రాళ్ళు ఎక్కువగా ఉంటారు కాబట్టి.

ఇప్పుడు నీరజకి వయసు ఇరవై ఎనిమిది, ముప్పై మూడు మధ్యలో వాళ్ళయితేనే కానీ బాగోదు. కాని ఆ వయసు కుర్రాళ్ళెంత మందుంటారు చెప్పండి. ఉన్నవాళ్ళలోనే వెదుక్కోవాలి. ఛాయిస్ తగ్గిపోయింది కదా... ఆలోచించండి.

మీరింకా ఇలాగే వచ్చిన ప్రతి సంబంధాన్ని మంచిది కాదని తోసేస్తే... ఏదీ దొరక్క ఏ రెండో పెళ్ళివాడ్నో తెచ్చి చెయ్యాల్సొస్తుంది. మీకర్థంకావటంలా..''

''సుజాతా...'' చెల్లెలికి రెండో పెళ్ళివాడన్న మాట వినగానే ఇంతెత్తున ఎగిరాడు.

''ఆవేశం వద్దు. ప్రాక్టికల్‌గా ఆలోచించండి. అందుకే ముందే చెప్పాను. మీ అతిప్రేమ నీరజకి శాపం కాకూడదని...''

సుజాత మాటల్లోని వాస్తవాన్ని గ్రహించిన సుధాకర్‌కి భవిష్యత్తంతా భయంకరంగా అన్పించగా.

''నిజమే... సుజాతా నీరజకి మంచి కుర్రాడ్ని తేవాలని ఇప్పటికే చాలా ఆలస్యం చేశాను. ఏం చెయ్యాలో తోచటం లేదు సుజా...''

అన్నాడు అయోమయంగా.

'' చూశారా ఆ ఊహే మీరు భరించలేకపోతున్నారు. వాస్తవం ఇంకెంత భయంకరంగా వుంటుందో. అందుకే పెద్దలు చెప్పినట్టు... మనం కోరుకునే వాళ్ళకన్నా, మనని కోరుకునే వాళ్ళదగ్గరే మనకి సుఖం. నామాట విని నీరజ ఆఫీసులో అబ్బాయి అయితే పిల్ల సుఖపడుతుందని నా కన్పిస్తుంది. మరి మీయిష్టం.''

ఇక చెప్పేదేం లేనట్టు అటు తిరిగిపడుకున్న సుజాతని బేలగా చూస్తూ ఇటు తిప్పి

''కానీ నీరజా...''

''కాని... గీనీ ఏం లేదు కాస్త పాజిటివ్‌గా ఆలోచించి చూడండి. ఈ సంబంధంలో మంచేంటో మీకే తెలుస్తుంది. అందగాడు, ఆస్తుంది, పాజిషనుంది, ఆపైన మనం లేమా ఏంటి... ముఖ్యంగా ఇంట్లో అతని తల్లి పెద్దదిక్కుగా వుండటమంటే ఎంతదృష్టమో. ఆ అదృష్టం లేకేకదా... చెప్పేవాళ్ళు లేక అట్టేపెట్టుకున్నారు అడపిల్లని. పాతికేళ్ళు దాటేదాకా.

అయినా మీ చెల్లెలి గురించి మీదగ్గర నేనిలా అనకూడదు కానీ... మీరు హుషారుగా పూలుతేవటం, మీచెల్లెల్ని హాల్లో చూసి మీరు స్తన్నవటం, నేను గమనించాలెండి. పూలయితే దాచారుగాని వాసన్నెలా దాయగలరు చెప్పండి? ఆ... మనకే ఈ వయసులో ఇంతుంటే, ఆ పిల్ల కెంతుండాలి?''

''కళ్ళు తెరిపించావ్ సుజీ'' అంటూ అప్పటికే ఓ నిర్ణయానికొచ్చిన అతను తేలికైన మనసుతో ఆ ఆనందాన్ని ఆమెతో పంచుకోవటానికన్నట్టు మీది కురికాడు.

ఇది జరిగిన పదిహేనురోజుల తర్వాత కొత్తదంపతులతో అప్పటికే వాళ్ళ కోసం చూసి వుంచిన కొత్తింట్లో దీపారాధన చేయించి, బయలుదేరుతూ సుజాత.

''వస్తానమ్మా... నీరజా మాస్టర్ బెడ్‌రూంలో మీపక్క ఏర్పాటు చేసాను. జాగ్రత్త సుమా...'' అని కన్నుగీటుతూ వెనుదిరగబోతున్న సుజాత చేతులు పట్టుకుని.

''వదినా నా ఈ కొత్తకాపురం ఏర్పాటుచేయటం వెనుక నీవెంత టెన్షన్ ఫీలయ్యావో నాకు తెల్సు వదినా. నాకు అమ్మలేకపోయినా అన్నయ్యా, నువ్వూ'' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుంటున్న నీరజని వారించింది.

''ఆడపిల్ల పుట్టింటికెప్పుడూ అతిథేనంటారు. మేమేం చేసాం. అతిథుల్ని మర్యాద చేసి తృప్తిగా పంపటం మా బాధ్యత కదా...''

అంటున్నంతలో సుధాకర్ బయట నుంచి స్కూటర్ హారన్ బొయ్ బొయ్ మనిపించగా...

అదిగో... మీ అన్నయ్యకి కంగారెక్కువైందంటూ బయల్దేరిన వదినని ''ఒక్క నిమిషం'' అంటూ దేవుడి పటానికున్న మల్లెపూలు తీసి వదినగారి తల్లో తురుముతూ...

''నువ్వూ దేవతవే వదినా... కొత్తమల్లెలు వాసనెక్కువని అన్నయ్య కిష్టం...'' అంటూ కొంటెగా అంటూన్న ఆడబిడ్డని

''అమ్మో... ఇంకా మొదలే కాలేదు, అప్పుడే పాఠాలా...'' అంటూ ఆనందంగా వెనుదిరిగింది సుజాత.

★

## దాంపత్య జీవితంపై ఎయిడ్స్ ప్రభావం?

సాధారణ సెక్స్ జీవితం గడిపే వారు తాము భయంకరమైన ఎయిడ్స్ బారిన పడతామని ఆందోళన చెందుతున్నట్టు కొన్ని పరిశోధనల్లో తేలింది. ఎయిడ్స్‌కి కారణమైన హ్యూమన్ ఇమ్యూనో డెఫిషియన్సీ వైరస్ (హెచ్.ఐ.వి) సాధారణ సెక్స్ జీవితం గడిపే వారిపై ఎలాంటి ప్రభావం చూపదని అమెరికాకి చెందిన 'సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సి.డి.సి.పి) శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

శాస్త్ర విజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినా, ఇప్పటికీ చాలామందికి ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుందో తెలియక ఎన్నో అపోహలకు గురవుతున్నారని ఈ సంస్థ తెలియజేసింది. ఎయిడ్స్ వున్న వ్యక్తులతో కలిసి భోజనం చేసినా, వారితో కలిసి జీవించినా ఎయిడ్స్ రాదని చాలామంది గ్రహించడం లేదని ఆసంస్థ పేర్కొంది. రక్తమార్పిడి, మత్తు పదార్థాల వినియోగం, సురక్షితం కాని లైంగిక జీవితం... ఇలాంటి వాటివల్ల ఎయిడ్స్ మహమ్మారి ఒకరినుంచి మరొకరికి వ్యాపించే ప్రమాదం ఉంది. అయితే చాలామంది హెచ్.ఐ.వి అని పరీక్షల్లో తేలినవారిని సభ్యసమాజానికి దూరంగా ఉంచుతున్నారు. వారితో మాట్లాడడం, వారితో కరచాలనం చేయడం పాపంగా, అదో రకమైన శాపంగా పరిగణిస్తున్నారు. వారితో కలిసి పనిచేయడానికి కూడా వెనుకాడుతున్నారు. ఈ వైఖరిలో మార్పు రావాల్సి వుంది. సాధారణ, సురక్షితమైన సెక్స్ జీవితం గడిపే వారు ఎయిడ్స్ వ్యాధి గురించి ఎలాంటి అపోహలు పెట్టుకోనక్కరలేదని అమెరికా శాస్త్రజ్ఞులు భరోసా ఇస్తున్నారు. ★